News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :166 | ఖమ్మం | గురువారం, జూలై 31, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కొత్తగా మరో డిస్కం..


- విద్యుత్ విభాగం ప్రక్షాళనకు సంస్కరణలు
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు



రాష్ట్రంలో కొత్తగా మరో విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విద్యుత్ విభాగం ప్రక్షాళనకు అవసరమైన సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఇంధనశాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ఇందులో పాల్గొన్నారు. ప్రస్తుతం ఉన్న ఉత్తర, దక్షిణ డిస్కంలు వాణిజ్య కార్యకలాపాలు చేపడతాయని, కొత్త డిస్కం కేవలం ప్రభుత్వం సబ్సిడీపై అందించే విద్యుత్ పథకాలను నిర్వహించేలా పని విభజన చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వ్యవసాయంతో పాటు ఇళ్లు, పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సరఫరా పథకాలన్నీ కొత్త డిస్కం పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రమంతా ఒకే యూనిట్‌గా దీని పరిధి ఉండాలన్నారు. పాత డిస్కంల పనితీరు మెరుగుపడితే జాతీయస్థాయిలో రేటింగ్ పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఇప్పుడున్న రెండు డిస్కంల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు సంస్కరణలు తప్పనిసరని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాటి పునర్వ్యవస్థీకరణతో పాటు రుణ భారం తగ్గించాలని చెప్పారు. గతంలో 10 శాతం వడ్డీకి తీసుకున్న రుణాలతో డిస్కంలు డీలాపడ్డాయని, తక్కువ వడ్డీకి కొత్త రుణాలు తీసుకుని పాతవాటిని తీర్చేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర సచివాలయానికి

వివరాలు 2లో..




# బీసీ చాంపియన్ ఎవరు?


## వెనుకబడిన వర్గాల చుట్టూ తెలంగాణ పాలిటిక్స్

- ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాకు అధికార పక్షం రాష్ట్రపతితో భేటీ, పార్లమెంటులో బిల్లు పెట్టేలా ఒత్తిడి
- పార్టీ పరంగా 42% ఇస్తామన్న బీజేపీ రాంచందర్ రావు
- ఆగస్టు 8న కరీంనగర్ లో బీఆర్ఎస్ బీసీ శంఖారావం 72 గంటల దీక్షకు ఎమ్మెల్సీ కవిత సన్నాహాలు

హైదరాబాద్: తెలంగాణ పాలిటిక్స్ బీసీల చుట్టే తిరుగుతున్నాయి. ఎవరికి వారు బీసీ చాంపియన్లం మేమంటే మేమని చెప్పుకుంటున్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కార్డును ఉపయో గించుకొనేందుకు అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీ, బీఆర్ఎస్, భారత జాగృతి పోటీ పడుతున్నాయి. మూడు ప్రధాన పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలకు పదును పెడుతున్నాయి. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు కాంగ్రెస్ పార్టీ కులగణన చేప ట్టింది. 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసింది. ఆ బిల్లు రాష్ట్రపతికి చేరింది. స్థానిక సంస్థల

# భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్

- ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్
- అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్
- మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు.

వివరాలు 2లో..

## ప్రధాని ప్రసంగంలో స్పష్టత లేదు..

# రాహుల్, ప్రియాంక ప్రశ్నలకు సమాధానం చెప్పలె



వివరాలు 2లో..

- సీజ్ ఫైర్ కి ఒప్పుకోవడంలో మతలబేంటి?
- అమాయకుల ప్రాణాలతో బీజేపీ రాజకీయాలు

# విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'

- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం౦ం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16
- ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో




అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్ఎల్వీ-ఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది.

వివరాలు 2లో..


# నాతో డీల్ చేయండి.. ప్రధానమంత్రి వస్తే ఇబ్బంది అవుతుంది!

- ఆపరేషన్ సిందూర్‌పై రాజ్యసభలో చర్చ
- చర్చకు ప్రధానమంత్రి హాజరు కాకపోవడాన్ని ప్రశ్నించిన ఖర్గే
- సభ నుంచి వాకౌట్ చేసిన విపక్షాలు



వివరాలు 2లో..

# ఏపీలో గూగుల్ భారీ డేటా సెంటర్... !




- 6 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖ కేంద్రంగా డేటా సెంటర్
- గూగుల్ భారతదేశంలో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం ఇదే మొదటిసారి!
- అంతేకాదు... ఆసియాలోనే ఇదే ఫస్ట్ టైమ్!

వివరాలు 2లో..

# మరిన్ని దేశాలకు సునామీ ముప్పు...

- రష్యాలో భారీ భూకంపం
- రిక్టర్ స్కేలుపై 8.8 తీవ్రత నమోదు
- పలు దేశాల్లో 3 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తుతో అలలు
- అమెరికా సునామీ హెచ్చరికల వ్యవస్థ తాజా అలర్ట్

వివరాలు 2లో..




# సాగునీటిని బంధువుల కంపెనీలకు మళ్లించారు

## జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం



పులివెందుల నియోజకవర్గంలోని సర్వరాయసాగర్ రిజర్వాయర్ నుంచి ఒక్క రైతు పొలానికి కూడా నీరివ్వకుండా తన సొంత ప్రయోజనాల కోసం వాటిని మాజీ సీఎం జగన్ మళ్లించారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అక్కడి నుంచి భారతి సిమెంట్స్‌కు, తన మేమమామ చీనీ తోటలకు

వివరాలు 2లో..

# ఏపీ ప్రణాళికల్లో భాగస్వాములు కండి

- సింగపూర్‌లో వివిధ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు చర్చలు
- మీ పెట్టుబడులు భద్రమని భరోసా

సింగపూర్‌లో నాలుగో రోజు పర్యటన సందర్భంగా బుధవారం పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. 'ఏపీలో అపార వనరులున్నాయి.

వివరాలు 2లో..



## జగన్ పర్యటన ముగిశాక

# కాకాణి దుర్మార్గాలు బయటపెడతా

- నెల్లూరు వస్తున్న వైసీపీ అధినేత జగన్
- జైల్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని పరామర్శించనున్న వైనం
- జగన్ మాట విని ఎంతమంది జైలు పాలయ్యారన్న సోమిరెడ్డి
- వారిని కూడా జగన్ పరామర్శించాలని డిమాండ్

వివరాలు 2లో..



# సినిమా ప్రమోషన్ చేస్తే తప్పేంటి: మంత్రి నాదెండ్ల మనోహర్

**సీ కే న్యూస్ కోటబొమ్మాళి,శ్రీకాకుళం జిల్లా,ప్రతినిధి,జామి గోవిందరావు.జూలై 30,** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యతని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా? అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడి ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..?

- జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేంటి?
- పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు తెలపండి..?
- జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ పురోగతి చెప్పండి..?
- లోక్ సభలో మూడు ప్రశ్నలు అడిగిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు



**సికె న్యూస్ ప్రతినిధి,ఢిల్లీ:** బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. మూడు ప్రశ్నలు అడిగారు. బొగ్గు గనులకు సంబంధించి జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు, మరో రెండు ప్రశ్నల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు, జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ వివరాలు కోరారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జి. కిషన్ రెడ్డి, విద్యుత్, కొత్త పునరుత్పాదక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా లు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు.

ఈ ఏడాది జనవరి 31న జారీ చేసిన మైనింగ్ ప్లాన్ మరియు గనుల మూసివేత మార్గదర్శకాల ప్రకారం.. ప్రభావిత కుటుంబాల కోసం పునరావాసం చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కార్మికులు, సంఘాలు మరియు పర్యావరణం పై ప్రతికూల ప్రభావాలు తగ్గించే ట్రాన్సిషన్ విధానాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నామన్నారు.

నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తి శిక్షణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ముందుకెళ్తున్నట్లు చెప్పారు. గనుల పర్యాటక ప్రదేశాల వృద్ధి, సౌర ప్రాజెక్టుల స్థాపన, ఖాళీ గనుల్లో చేపల పెంపకం, కోల్ – నీర్ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.

పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలను.. కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలుపుతూ... పునరుత్పాదక ఇంధన అమలు సంస్థలు ( ఆర్ఈ ఐఏఎస్ ) జారీ చేసిన టెండర్లకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఎస్ఈసీఐ ), ఎన్టిపిసి తదితర సంస్థలతో కలుపుకుని..ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి 43,922 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ అమ్మకపు ఒప్పందా ( పిఎస్ఏఎస్ )లను కేంద్రం వేగవంతం చేసిందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు వెడ్డింగ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరుపై కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభ ణియా లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం వరకు జనాభా ఆహార అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 81.35 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. అత్యంత పేదల కుటుంబాలకు నెలకు 35 కిలోల ఆహార సరుకులు సరఫరా చేస్తున్నామని, డిజిటలైజేషన్, ఆధార్ సీడింగ్, నకిలీల గుర్తింపు, లబ్ధిదారుల మరణాలు, వలసల కారణంగా.. 5.87 కోట్ల రేషన్ కార్డులను తొలగించినట్లు వివరించారు.

# మెదక్ జిల్లా యోగాసన క్రీడాకారుల ఎంపికలు

**కోచ్ కర్ణం గణేష్ రవికుమార్**





**జూలై 30 ( సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా స్థాయి సబ్ జూనియర్,జూనియర్, సీనియర్,సీనియర్ ఏ ,సీనియర్ బి, సీనియర్ సి బాల,బాలికలు మహిళలు,పురుషుల విభాగలలో యోగాసన క్రీడాకారుల ఎంపికలు

మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 2వ తేదీ ఆగస్టు శనివారం రోజున పాలిటెక్నిక్ కళాశాలలో (వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రక్కన)సబ్ – జూనియర్,జూనియర్ – సీనియర్,సీనియర్ ఏ,సీనియర్ బి,సీనియర్ సి విభాగాలలో యోగాసన క్రీడాకారుల సెలక్షన్ (పోటీలు) నిర్వహించబడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మేడ భుజగేందర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 2వ తేదీ ఉదయం 8 గంటల వరకు రిపోర్ట్ చేయవలెను.

ఈ క్రీడాకారుల ఎంపికలు క్రింది వయో విభాగాల్లో జరుగుతాయి:

10 – 14 సంవత్సరాలు

14 – 18 సంవత్సరాలు

బాల,బాలికలు

# బిచ్చగాళ్ల "వీర్యం", అడ్డాకూలీల "అండం" అని వార్త పత్రికల్లో వచ్చిన విషయంపై లోతుగా విచారణ జరించాలని WHRPC ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.



**సికె న్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్:** వివరాల్లోకి వెళ్ళితే కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన బిచ్చగాళ్ల "వీర్యం", అడ్డాకూలీల "అండం" అనే వార్తపై తీవ్రంగా స్పందించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా పీటర్ నాయక్ లకావత్.

ఈ నేపథ్యంలో బిచ్చగాళ్ల "వీర్యం", అడ్డాకూలీల "అండం" అనేది సృష్టికి చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఒక ఆసాంఘిక కార్యక్రమంగా భావించి బాధపడుతున్నామని, ఇది మానవత్వానికి మాయని మచ్చ అని వారు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి లోతుగా విచారణ జరిపి నేరస్థులపై వారు ఎంతటి వారైన విడిచిపెట్టే ప్రసక్తే లేదు చాలా కఠినంగా చర్యలు తీసుకుంటూ వైద్య రంగంలో ఎవరైన ఇందులో ఉన్నారేమో పరిశీలించి సంబంధిత హాస్పిటల్స్ మూసివేయాలని వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డా. పీటర్ నాయక్ పోలీసులను కోరారు.

హైదరాబాద్ నగరంలో వెలుగుచూసిన ఈ అసహ్యకరమైన, మానవతా విరుద్ధమైన "వీర్యం, అండాల సేకరణ" వ్యాపారంపై డా. పీటర్ నాయక్ లకావత్, జాతీయ ఉపాధ్యక్షుడు ా వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తీవ్రంగా ఖండించారు.

"ఇది శరీర దందా కన్నా ప్రమాదకరమైన మానవ హక్కుల దుర్వినియోగం. మానవ శరీరాన్ని వస్తువుగా మలచే సంస్కృతి ఈ దేశంలో ఎప్పటికీ తట్టుకోబడదు. పేదలను ఆర్థిక అవసరాల పేరుతో వాడుకుని వారి మనోబలాన్ని దెబ్బతీసే ఈ దారుణాలకు నేను తీవ్రంగా విరోధిస్తున్నాను. ఇది నేరం మాత్రమే కాదు ా మానవ విలువలపై ఉగ్రదాడి," అని డా. పీటర్ నాయక్ పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో బిచ్చగాళ్లు, రోజువారీ కూలీలు, చదువు లేని పేద ప్రజలను మభ్యపెట్టి వారి శరీర భాగాలను అసహ్యకరమైన లాభాల కోసం వాడుకోవడం మానవ హక్కుల చట్టాలకు స్పష్టమైన అవమానం అని ఆయన అన్నారు.

**ముఖ్య డిమాండ్లు:**

1. ఈ నేరానికి పాల్పడిన వారిపై కఠినమైన శిక్షలు విధించాలి.
2. ఇలాంటి క్లినిక్స్‌పై సర్వే నిర్వహించి, అనుమతులు రద్దు చేయాలి.
3. బాధితుల పట్ల న్యాయం జరిగేలా పునరావాసం మరియు కౌన్సిలింగ్ కల్పించాలి.
4. సమాజాన్ని అవగాహనతో చైతన్యవంతం చేయడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ప్రారంభించాలి.

సందేశం: "మానవ హక్కులు అమ్మకానికి లేవు. పేదల దేహాలను వాడుకోవడం ఇకనైనా ఆపాలి. మనిషి విలువను అర్థం చేసుకోవాల్సిన సమయం ఇది."

ఈ సందర్భంగా డా. పీటర్ నాయక్ సంబంధిత ప్రభుత్వ శాఖలు, పోలీస్ విభాగాలు, మరియు సామాజిక సంస్థలకు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్నకుమార్.



- జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్ల సమావేశంలో ఎన్నిక.
- జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్) జూలై 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రత్న కుమార్ ఎన్నిక. చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయం లో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అక్కారపు రత్న కుమార్ ను జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శిగా ముత్యాల రాజేష్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారిగా భూక్యా సాయి కౌశిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ జిల్లా స్టాపర్లు పాల్గొన్నారు. పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యత పాత్రికేయాయులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రత్నకుమార్ అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాప్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాల పై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశం లో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందుల పై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతల పై చర్చించి పలు అంశాల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్న కుమారు ని జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలలో జిల్లా స్థాయి రిపోర్టర్లు సందీప్, సుధీర్, కత్తి బాలకృష్ణ, జక్కుల పాల్గొన, సతీష్, వాసు, శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకరావు, శ్రీనివాస్, సత్యనారాయణ తదితర స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 30,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్ మరియు బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా, జూలై 31 (గురువారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు (పి ఎల్ ఓ లు) మరియు అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారుల తో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు.

ఆగస్టు 1 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు.

ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు మరియు ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పని సరిగా హాజరుకావాలని సూచించారు.

సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయలి.

**ఐ.యల్.పి.ఏ.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 30,** కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయ వాదులను వెంటనే నోటరీలుగా నియామకం చేయలని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాధ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ. యల్. పి. ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.




# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాదె లక్ష్మమ్మ అకాల మరణం చెందారు.మరణ వార్త తెలుసుకున్న కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అ సహాయాన్ని వారి కుటుంబానికి పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడి రామలక్ష్మయ్య,దశరథ, నగేష్,నరేష్,ఎల్లేశ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / సుజాతనగర్ ప్రతినిధి,( సాయి కౌశిక్)జూలై 30,** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్నాధపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),జూలై 30,** పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.

అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు.



ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డి మురళిని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్.

- జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వాసిరెడ్డి మురళి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చుంచుపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్ ), జులై 30,**చుంచుపల్లి మండలం సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా నియమితులైన వాసిరెడ్డి మురళి కి ఘనమైన సన్మానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీకి మా కుటుంబానికి అనుబంధం ఉంది సిపిఐ పార్టీ కి సేవలందిస్తున్న దానిని గుర్తించి సిపిఐ పార్టీ అశ్వరావుపేటలో జరిగిన జిల్లా మూడో మహాసభలో ఏకగ్రీవంగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలియజేసిన చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ వాసిరెడ్డి మురళిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అందరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మనసున్న మనిషి అని అటువంటి వ్యక్తికి మరల రాబోవు రోజుల్లో సిపిఐ పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ ముత్యాల రాజేష్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి భూక్యా సాయి కౌశిక్, సందీప్, సుధీర్, కత్తి బాలకృష్ణ, జక్కుల పాల్గొన, సతీష్, వాసు, శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ( వెంకటేష్) జూలై 30,** బుధవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించినారు, ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని ఖైదీలకు సూచనలు చేశారు ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ భుజరంగరాజు సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ , భాస్కర్, లీగల్ ఎయిడ్ న్యాయవాద , కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# పర్యావరణాన్ని కాపాడుకుందాం.

- చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాం.
- మిలియన్ మొక్కల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకోవడం అభినందనీయం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- ఎస్ సి బి నగర్-మోడ్రన్ ఇక్రా పాఠశాలలో కోటి మొక్కల నాటే ప్రక్రియని ప్రారంభించిన సాబీర్ పాషా.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 30,**కొత్తగూడెం : పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఎస్ సి బి నగర్ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేపట్టిన మిలియన్మొక్కల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. వాతావరణం లో వస్తున్న పెను మార్పులకు కారణం సమతుల్యత లోపించడమే నన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలు ప్రధానమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాలని సూచించారు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ మిలియన్ మొక్కలు పంపేందుకు, నాటేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఈ సంస్థను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రగిరి



శ్రీనివాసరావు, ఎస్ కె ఫహీమ్, ప్రిన్సిపాల్ బాసిత్, మొక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ డైరీ మెదక్ నుంచి తరలిపోలేదు, బిఆర్ఎస్ నాయకుల మాటలు అవాస్తవం

- బ్లాక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్



**జూలై 30 ( సీ కే న్యూస్) చేగుంట** మెదక్ నుంచి సంగారెడ్డికి విజయ డైరీ తరలిపోయిందన్న, బిఆర్ఎస్ నాయకులు చేసినటువంటి మాటలులను, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ తప్పు పట్టారు , విజయ డైరీ డైరెక్టర్ డిడి రమేష్ తో మాట్లాడి వివరణ కోరగా స్టాఫ్ తక్కువగా ఉన్న కారణంగా ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహించాల్సి వస్తుందని,అంతే తప్ప అని విజయ డైరీ ఎక్కడికి తరలిపోదని ఆయన సమాధానం ఇచ్చారు, గత 45 సంవత్సరాలుగా మెదక్ లో విజయ డైరీ తన సేవలు అందిస్తుందని హఫీజ్ మొల్సబ్ అన్నారు, బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు, రాబోయే రోజుల్లో దీన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తామని, ఇంకా పాల ఉత్పత్తి కేంద్రాలను పెంచి పెడతామని, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో,
హఫీజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్, మ్యాకల రవి మాజీ కౌన్సిలర్, మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, ముజీబ్, దేవులా, గాడి రమేష్ పాల్గొన్నారు.

# ముంపు ముంచుకొస్తున్నా మేల్కొనని కాంగ్రెస్ పాలకులు......!.

- రామయ్యను ముంచుతూ దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు.
- కుప్పకూలిన రిటర్నింగ్ వాల్ ని సందర్శించే తీరికలేని ప్రజాప్రతినిధులు.
- ముంపు పై స్పందించకుంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదు.
- సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.
- సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల అధ్యయన యాత్ర.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూలై 30,**ఓవైపు ముంపు ముంచుకొస్తున్నా కాంగ్రెస్ పాలకులు మేల్కోనకుండా మీనమేషాలు లెక్కపెట్టడం సరైనది కాదని పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి వచ్చే ముంపుపై అఖిలపక్షాన్ని కలుపుకొని కార్యచరణ రూపొందించాలని, ఓవైపు భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ముందు ఐదు పంచాయతీల ను తెలంగాణలో కలిపి రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హితవు పలికారు. బుధవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరకట్టరక్షణ,పోలవరం ముంపు అధ్యయన యాత్రలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కరకట్ట రక్షణ గోడ కూలి నెలరోజులవుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలు గాని ఎంపీ మంత్రులు గాని సందర్శించకుండా పదవుల కోసం కొట్టుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పట్టణంలోని శివారు కాలనీలకు ముంపు ప్రమాదం ముంచుకొస్తున్న స్పందన లేని ప్రజాప్రతినిధులు మనకు అవసరమా అని ప్రశ్నించారు.

**ఓవైపు ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు.....**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఓవైపు పోలవరంతో భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతూ మోసకారి పర్యటన మానుకోవాలని హెచ్చరించారు. ఐదు పంచాయతీలను భద్రాచలం లో కలపడం ద్వారా రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం దక్కుతుందన్న విషయం తెలిసినప్పటికీ విభజన పేరుతో చిచ్చురేపి ఇప్పుడు రామయ్య భూములపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ముసలి కన్నీరు కార్చితే ఇక్కడ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి కలిగే ముంపుకి కాంగ్రెస్, బిజెపి పార్టీలే బాధ్యత వహించాలని కరకట్ట పునర్



నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆయా పార్టీలకు ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సైతం భద్రాచలానికి తీవ్ర అన్యాయం చేసిందని కరకట్ట నిర్మాణానికి 2000 కోట్ల నిధులు కేటాయిస్తామని కెసిఆర్ ఇక్కడ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. భద్రాద్రి రామయ్య తో పాటు ఇక్కడ ప్రజలను ముంచే పాపం కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు తప్పక తగులుతుందని మచ్చ స్పష్టం చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు అధ్యయన యాత్ర పేరుతో కుప్పకూలిన రక్షణ గోడ నుండి సుభాష్ నగర్ ప్రాంతం వరకు పర్యటన నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను చర్చించామని అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరకట్ట పునర్ నిర్మాణ పనులు చేపట్టకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లేని పక్షంలో ఆగస్టులో గోదావరి వరద రూపంలో పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందని దానికి కాంగ్రెస్ బిజెపి పాలకులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్ర ప్రారంభ సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, బెల్లంకొండ కుసుమ, నకిరేకంటి నాగరాజు, ధనకొండ రాఘవయ్య, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాసరావు అజయ్ కుమార్, కుంజా శ్రీనివాస్,సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు అన్నం వెంకట్ యాత్రకు సంఘీభావం తెలిపారు. శాఖ కార్యదర్శులు గోవర్ధన్ ఝాన్సీ, డి రామకృష్ణ,పుణ్యావతి,రమణ నాయకులు నాగలక్ష్మి,వెంకట్ చక్రి సూరమ్మ గణపతమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు...

# వన్యప్రాణులకు అమర్చిన ఉచ్చులో చిక్కుకున్న పాడి గేదే...!

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అన్నపురెడ్డిపల్లి ప్రతినిధి, (సాయి కౌశిక్), జూలై 30,**అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామం నందు నివసిస్తున్న కొత్తూరు నరసింహారావు అనే రైతు కు చెందిన పాడి గేదే మూడు రోజుల క్రితం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి మేతమేయుట కు వెళ్ళింది ఈ క్రమంలో అప్పటికే కొందరు వన్యప్రాణులను వేటాడేందుకు ఉచ్చులను అమర్చగా అందులో పాడి గేదే చిక్కుకు పోయింది మూడు రోజులుగా నరసింహారావు కు చెందిన గేదే కోసం



గాలిస్తుండగా అటవీ ప్రాంతంలో ఉచ్చులో చిక్కుకున్న గేదే కనిపించింది మూడు రోజులు పాటు ఆ ఉచ్చులో చిక్కుపోయిన గేదే మేత నీరు లేక నిరసించిపోయింది వెంటనే ఆ రైతు పశువైద్యులను సంప్రదించి చికిత్స అందించారు. ఇది ఇలా ఉండగా అటవీ ప్రాంతంలో విచ్చలవిడిగా వేటగాళ్లు ఉచ్చులు పెడుతున్నారని అటవీశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదవర్గాలకు ఎర్రజెండానే అండా.

- నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే.
- సేవల ఫలితంగానే సిపిఐకి జనాదరణ.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- 30 మంది సిపిఐలో చేరిక.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 30,** కొత్తగూడెం : పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా



ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గం లో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి-యుఎస్పిసి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 30,
సమస్యలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులు తమ విధినిర్వహణలను సమర్థవంతంగా నిర్వర్తించ లేక పోతున్నారని, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు సంపూర్ణంగా పరిష్కరించి విద్యారంగాని కి రాష్ట్ర బడ్జెట్లో 25% నిధులు కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయకుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) చేపట్టిన ఉద్యమ కార్యచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాన్ని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించబడిన సందర్భంగా వారు మాట్లాడుతూ..... తాము అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని నినాదాలతో పాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యల పై తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినప్పటికి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ముఖ్యమైన అనేక సమస్యలను పరిష్కరించడంలో మాత్రం తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయ్ కుమార్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించడం జరిగిందని, అందుకు భిన్నంగా గత పాలకులు ప్రతి ఏటా విద్యారంగానికి నిధుల కేటాయింపులను కుదిస్తూ విద్యారంగాన్ని ఉద్దేశపూర్వకంగా పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిందని, కొన్ని సంఘాలను అనుయాయులుగా మార్చుకున్నదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాల రూపం మార్చి ప్రస్తుత పాలకులు అమలు చేస్తున్నారని అన్నారు.
రాష్ట్రంలోని 206 సంఘాలతో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టి జి ఈ జే ఏ సి ) ఉద్యమ కార్యాచరణ ప్రకటించగానే మంత్రుల, అధికారుల కమిటీలను వేయడం, చర్చల పేరుతో కాలం గడపడం, ప్రతినెలా పెండింగ్ బిల్లుల చెల్లింపులకు 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పడం లాంటి ప్రభుత్వ విధానాల వలన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పోరాట కార్యాచరణను ప్రకటించిందని వారన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ, మోడల్ స్కూల్స్ కేజీబీవీ, గురుకుల పాఠశాలల సమస్యలతో పాటుగా ఆయా విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సుమారు 30 సమస్యలతో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని యుఎస్పిసి చేపట్టిందని, మొదటి దశ మండలంలోని తహసిల్దార్లకు మెమోరాండం సమర్పించడం జరిగిందని, రెండో దశ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో గల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు, టీఎస్ యుటిఎఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామచంద్, టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ వివిధ మండలాల బాధ్యులు కె.సైదులు ఆర్. భాష్య, బి.రఘునందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ



సి కె న్యూస్ ప్రతినిధి కొలిశెట్టి వేణు/పాలేరు/జులై 30:ఏదులాపురం మున్సిపాలిటీ : ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ పోలీ స్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎస్ లింగయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు



సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :సీఐ లింగయ్య మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలున్న నేరుగా తనను సంప్రదించాలని సూచించారు ఆత్మకూర్ యం మండలాన్ని శాంతియుతంగా నేర. ర హితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాను అని తెలియజేసినారు

# సమస్యల నిలయంగా ఏఎంసీ కాలనీ.....!

- ఇంటికో జ్వర బాధితులతో వనికి పోతున్న ఏఎంసీ కాలనీ....
- శిథిలవస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల.
- అంగన్వాడి బిల్డింగ్ లేక చిన్నారుల అవస్థలు.
- అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు....
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- ఏఎంసీ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 30,600 కుటుంబాలు కలిగిన ఏఎంసి కాలనీలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ సమస్యల నిలయంగా తయారైందని పడకేసిన పారిశుధ్య ప్రభావంతో ఇంటికో జ్వర బాధితుడుతో ఏఎంసీ కాలనీ వనికి పోతుందని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏఎంసీ కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమస్యల అధ్యయన యాత్ర ఏఎంసి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పారిశుధ్య సమస్యతో వస్తున్న సమస్యలను సిపిఐఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ఏఎంసి కాలనీలో ఉన్న విద్యార్థుల కోసం గతంలో సున్నం రాజయ్య హాయంలో యుపిఎస్ పాఠశాలను మంజూరు చేపించి నిర్మిస్తే విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో స్కూల్ ని మూసివేసారని అది కూడా శిథిలావస్థకు చేరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి బిల్డింగ్ లేకపోవడం వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలం కేటాయించిన ఇప్పటివరకు అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం జరగలేదని వెంటనే అంగన్వాడీ బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నుండి వస్తున్న వ్యర్థ జలాలు పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లమీదకి వచ్చి చేరి దోమలు సైర విహారం చేస్తున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు పూనుకోవాలని డిమాండ్ చేశారు. కరకట్ట స్లూ ఈజ్ ల నుండి వచ్చే లీకేజీ వాటర్ తో పాటు లాకులు వేయడంతో నిలిచిపోయే బ్యాక్ వాటర్ తో ఏఎంసీ కాలనీ ముప్పు గురవుతుందని జంబో మోటార్లను ఏర్పాటు చేసి నీటిని తోడే ప్రక్రియను చేపట్టాలని ఆయన కోరారు. ఏఎంసి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు వెంటనే స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ శాఖ కార్యదర్శి సీత అజయ్ కుమార్ స్థానిక నాయకులు అల్లాడి సత్యవతి రమాదేవి రాణి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలి....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు కేటాయించే లే- ఔట్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం పర్యాటక శాఖకు బదిలీ చేయాలి
- కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూసేకరణ అంశాలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -30: జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ స్పీడ్ అప్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారులు, ఖమ్మం ఖిల్లా రోప్ వే వంటి అభివృద్ధి పనుల భూ సేకరణ అంశాలపై బుధవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.
మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, అవసరమైన భూ సేకరణ తదితర అంశాలను అధికారులు వివరించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ వర్కింగ్ మ్యాప్ ను కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఖమ్మం రూరల్, అర్బన్ మండలాల్లో రైతులు అంగీకరించిన స్థలం, ప్రభుత్వ పట్టా భూముల్లో పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతుల పొలాలకు ప్రత్యామ్నాయంగా ప్లాట్ లను కేటాయిస్తున్నామని అన్నారు. రైతులకు అందించే లేఔట్ ప్లాట్ లలో అంతర్గత రోడ్లు, స్ట్రీట్ లైట్ , విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని అన్నారు. రైతులకు లేఔట్ లో జరిగే అభివృద్ధి పనులు చూపించి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూములు స్వచ్ఛందంగా అప్పగించేలా కృషి చేయాలని అన్నారు. లేఔట్ లో 10 మీటర్ల బ్రిడ్జి నిర్మాణం పనులకు డిజైన్ ఫైనల్ చేయాలని అన్నారు. హైదరాబాద్ లోని ప్రైవేట్ లేఔట్ తరహాలో మన లేఔట్ అభివృద్ధి చేయాలని, ఈ పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో స్పష్టమైన గడువు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు.
ఖమ్మం రోప్ వే నిర్మాణానికి అవసరమైన స్థలం సేకరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. లబ్దిదారులకు ప్రత్యామ్నా యంగా వైద్య కళాశాల సమీపంలో ప్లాట్ లను ఇస్తున్నామని, అక్కడే హై వే కూడా వస్తుందని, మంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పట్టాల పంపిణీ తరువాత వెంటనే పర్యాటక శాఖకు స్థలం బదలాయించాలని అన్నారు.
జాతీయ రహదారుల నిర్మాణం కోసం అవసరమైన భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జాతీయ రహదారుల ఎంట్రీ, ఎగ్జిట్, సర్విస్ రోడ్ల నిర్మాణం జరగాలని అన్నారు.
ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, నేషనల్ హైవే మేనేజర్ దివ్య, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం......

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను
- సమర్థవంతంగా విధుల నిర్వహణకు క్షేత్రస్థాయి అనుభవం దోహదపడుతుంది
- 2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివాని అభినందించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై -30:మనలో ఉన్న పట్టుదలకు, కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ. రాజు, రజిత దంపతుల కుమార్తె ఇ. సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్, కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని, ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు.
ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు.
క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్ర3భుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని అన్నారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.
ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు.
మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు.
చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.



# ఆగస్టు 2న జాబ్ మేళా నిర్వహణ ....

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు
- హెచ్ సి ఎల్ టెక్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై-30:
హెచ్ సి ఎల్ టెక్ ఆధ్వర్యంలో 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో, ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్/ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు.
ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102/7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రేషన్ కార్డులను పంపిణీ చేసిన మేయర్ పునుకొల్లు నీరజ తిలక్



సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ జరిగింది. ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ ఏరియాలో రేషన్ షాప్ ల వద్ద లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు. ఖమ్మం త్రి టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ నీరజ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారని తిలక్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట మేరకు కొత్త రేషన్ కార్డులను సకాలంలో లబ్ధిదారులకు మంజూరు చేశారని నీరజ తెలిపారు. తమకు రేషన్ కార్డులు అందజేసిన మేయర్ నీరజకు కాంగ్రెస్ నేత తిలక్ కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి 46 డివిజన్ అధ్యక్షుడు , షేక్ రజ్జి, 36వ డివిజన్ అధ్యక్షుడు గూడెపు నాగరాజు , 46 డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు తుపాకుల మధు షేక్ జాకీర్ హుస్సేన్ , డీలర్ జానిమియ, చల్లా రాకేష్ శరవణ, తదురులు పాల్గొన్నారు

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం: మంత్రి పొంగులేటి



**సికే న్యూస్ ప్రతినిధి నేలకొండపల్లి** : పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ౌ% గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు.


ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు.

మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. "ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నామ, తాతా మధు, సండ్ర



**సికే న్యూస్ ప్రతినిధి:**తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు గ్రామ వాస్తవ్యులు తమిర వెంకటరెడ్డి, అనితల కుమార్తె వివాహం ఖమ్మం బైపాస్ రోడ్డు లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం ఉదయం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. నామ వెంట బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ



**సికే న్యూస్ ప్రతినిధి ఏదులాపురం మున్సిపాలిటీ :**

ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.

ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు.

ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... "ప్రజా సమస్యలతో పాటు వారి వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.

మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి
- ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి
- అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూలై- 30**

మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు.

సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు.

వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు.

అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.

అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు.

మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు.

ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు.

ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదాలు.. పరామర్శలు





**ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన**

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు దోకుపర్తి సుబ్బారావు కుమార్తె వివాహం ఇటీవల జరుగగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అహ్మద్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొడ్డేటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక ఇటీవల జరిగిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వాదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్తవ్యులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వడ్డే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామ సీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, షారుక్ లతో పాటు తెలుగుదేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ - ఎలైట్ ప్రారంభం





**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :**

ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ అండ్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ – ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ఫార్మా డైరెక్టర్ రేగళ్ల కృష్ణ ప్రసాద్ (కెపి) ను అభినందించారు.

దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని రేగళ్ల కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్, ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

## గోక్కుంటే...పీక్కోవాల్సి వస్తుందే.. కేటీఆర్ వ్యూహం బెడిసి కొట్టిందా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిస్థితి మయసభలో దుర్యోధనుడి తరహాలో మారినట్లు కనపడుతుంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత ఏల ఇరుక్కోవలె? ఇరుక్కుంటిమి పో.. తీహార్ జైలుకు ఎందుకు వెళ్లవలె.. వెళ్లితిమి పో.. తాను ఎందుకు ఢిల్లీకి ఎందుకు వెళ్లవలె.. వెళ్లినితిని పో... బెయిల్ పై న్యాయవాదులతో చర్చించకుండా బీజేపీ నేత సీఎం రమేష్ నాయుడును ఎందుకు కలవవలె? కలసినితిని పో...బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేస్తానన్న ప్రతిపాదన ఎందుకు తేవలె.. తెచ్చితిని పో... హెచ్.సి.యూ భూములపై రేవంత్ రెడ్డి పై కోపంతో రమేష్ పేరు ఎందుకు ప్రస్తావించవలె... ప్రస్తావించితినిపో... ఫోర్త్ సిటీ కాంట్రాక్టు పనులను ఏల ప్రజల ముందుంచవలె...హతవిధీ... ఇప్పుడు అటు ఇటు తిరిగి బీజేపీతో విలీనం పై రచ్చ ఏల జరగవలె.. అన్నట్లుంది కేటీఆర్ వ్యవహారం.

**బండి సంజయ్ ఎంట్రీతో...**

సీఎం రమేష్ నాయుడు, కేటీఆర్ మధ్య జరుగుతున్న వివాదంలో ఇప్పుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఎంట్రీ ఇచ్చారు. ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పుడు అసలు సమస్య పక్క దారి పట్టి బీజేపీతో బీఆర్ఎస్ విలీనం మాత్రమే హైలెట్ అవుతుంది. వాస్తవానికి హెచ్.సి.యూ భూమి వివాదంలో సీఎం రమేష్ రేవంత్ రెడ్డికి సహకరించారన్నది కేటీఆర్ ఆరోపణ. అదే సమయంలో ఫోర్త్ సిటీలో 1600 కోట్ల రూపాయల పనులను సీఎం రమేష్ కు అప్పగించారన్న సెంటిమెంట్ తో పార్టీకి కొంత హైప్ తేవాలనుకున్నారు. కానీ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కామ్ గా ఉన్నప్పటికీ ఇది బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ గా మారిపోయినట్లు కనపడుతుంది.

**అసలు విషయం పక్కదారి పట్టి...**

అసలు విషయం పక్క దారి పట్టి బీజేపీలో బీఆర్ఎస్ విలీన ప్రతిపాదన మాత్రమే హైలెట్ గా నిలిచింది. నాడు కవిత అరెస్టయినప్పుడు ఢిల్లీకి వెళ్లిన కేటీఆర్ ఈ ప్రతిపాదన తెచ్చారన్నది సీఎం రమేష్ ఆరోపణ. అదే సమయంలో తాను అంతటి వాడిని కానని, చెల్లెలుతో వచ్చిన విభేధాలు తనపై ఆరోపణలు చేయడానికి కారణమయ్యారని అంటున్నారు.మరొకవైపు కవిత కూడా కేసీఆర్ కు రాసిన బహిరంగ లేఖలో బీజేపీలో బీఆర్ఎస్ విలీనం ప్రస్తావన తేవడాన్ని బీజేపీ నేతలు గుర్తు చేస్తున్నారు. మరొకవైపు కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా చేసిన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ విలీనం హైలెట్ అవుతుంది. కేసీఆర్ కేటీఆర్ కు సిరిసిల్ల టిక్కెట్ ఇవ్వలేదని, అయితే కేటీఆర్ వెళ్లి సీఎం రమేష్ ను కలిశారన్నారు. సీఎం రమేష్ చెప్పబట్టే సిరిసిల్ల టిక్కెట్ కేసీఆర్ ఇచ్చాడన్న బండి సంజయ్ సిరిసిల్ల లో నాడు గెలిచేందుకు కేటీఆర్ కు సీఎం రమేష్ ఆర్థిక సాయం చేసిన మాట కూడా వాస్తవమేనని అన్నారు. సీఎం రమేష్ చేసిన వ్యాఖ్యలో నిజముందన్నారు.

**కేటీఆర్ మాత్రం...**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. సీఎం రమేష్ , సీఎం రేవంత్ ఇద్దరూ కలిసి వస్తే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటలో జరిగిన పదవి వేల కోట్ల కుంభకోణంపైనా, ఫ్యూచర్ సిటీలో ఇచ్చిన రూ.1660 కోట్ల రోడ్ కాంట్రాక్ట్ స్కాంపై.. రెండింటిపైనా కలిసి చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. 10 వేల కోట్లు దోచుకునేందుకు సహకరించినందుకు సీఎం రమేష్ కు రేవంత్ రెడ్డికి ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ గా1660 కోట్ల కాంట్రాక్ట్ అని అన్నారు. ఎప్పటికీ బీఆర్ఎస్ ఏ పార్టీలో విలీనమయ్యే ప్రసక్తే లేదని, తెలంగాణ ఉన్నంత కాలం బీఆర్ఎస్ ఉంటుందని కేటీఆర్ చెబుతున్నాఅసలు చర్చ మాత్రం విలీనం పైనే జరుగుతుంది. మరి కేటీఆర్ చేస్తున్న విమర్శలు ఆయనకే రాజకీయంగా బూమరాంగ్ అవుతున్నాయా? అన్న అనుమానం బీఆర్ఎస్ నేతల్లో కలుగుతోంది. ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విలీనంపైనే ఎక్కువగా వివరణ ఇచ్చుకోవాల్సి వస్తోంది.

# మొటిమంత బెంగ

**ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు.**



**ఇది మొటిమల అవగాహన మాసం**

ముఖం మీద చిన్న మొటిమ కనిపిస్తే చాలు. గిల్లేంతవరకూ కొందరికి చేయి ఆగదు. గట్టిగా నలిపి పిండేసేంత వరకూ నిద్ర పట్టదు. నిజానికి మొటిమలు ఆరోగ్యానికేమీ హాని చేయవు. చాలావరకివి వాటంతటవే తగ్గుతాయి. మరీ ఎక్కువగా, పెద్దగా అయితే చూడటానికి కాస్త ఇబ్బంది కలిగిస్తాయంతే. కానీ కొందరు.. ముఖ్యంగా యుక్తవయసువారు చిన్న మొటిమ కనిపించినా పెద్ద సమస్యగా భావిస్తారు. తెగ ఆందోళన పడిపోతుంటారు. మనో వేదనకూ గురవుతుంటారు. మొటిమల మీద లెక్కలేనన్ని అపోహలూ రాజ్యమేలుతుండటం, సరైన అవగాహన లేకపోవటమే దీనికి కారణం.

అప్పటివరకూ నునుపుగా ఉన్న ముఖం మీద ఏంటీ మొటిమలు? ఒకట్రెండు కాస్తా చూస్తుండగానే సంఖ్య పెరుగుతూ వస్తోందేంటి? అందానికి, ఆకర్షణకు అత్యంత ప్రాధాన్యమిచ్చే యుక్తవయసువారిలో ఇలాంటి ఆలోచనలే ముసురుకుంటుంటాయి. ఇంతకీ ఇవి ఎలా పుట్టుకొస్తాయి? ఆశ్చర్యంగా అనిపించినా చర్మం నిగనిగలాడుతూ కనిపించటానికి తోడ్పడే చమురు గ్రంథులే మొటిమలకు కారణం! శరీరం మీద చర్మం అంతటా సన్నటి వెంట్రుకలు, వాటి కుదుళ్లుంటాయి. ప్రతి కుదురులో వెంట్రుక మొదలు (ఫాలికల్), చమురు గ్రంథులు (సెబేషియస్ గ్లాండ్స్) ఉంటాయి. గ్రంథుల నుంచి ఉత్పత్తయ్యే చమురు సన్నటి రంధ్రాల ద్వారా బయటకు వస్తుంది. ముఖం, ఛాతీ, వీపు, భుజాలు, చేతుల మీద ఈ గ్రంథులు పెద్ద సంఖ్యలో ఉంటాయి. ఇవి వాచి, ఉబ్బి.. గుల్లల మాదిరిగా పైకి పొడుచుకు రావటమే మొటిమలకు మూలం. కొందరిలో జన్యుపరంగా టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు గ్రంథులను ప్రేరేపితం చేయటం వల్ల మరింతగా చమురు ఉత్పత్తి అవుతుంది. మరోవైపు చర్మ రంధ్రాల్లో ప్రొపిని బ్యాక్టీరియం ఆక్నీస్ అనే బ్యాక్టీరియా చమురును కొవ్వు ఆమ్లాలుగా విడగొడుతుంటుంది. ఈ ఆమ్లాలు వెంట్రుక కుదురును ప్రేరేపించే క్రమంలో కెరటిన్ పదార్థం ఎక్కువగా ఉత్పత్తి అయ్యి, చర్మ రంధ్రాలు మూసుకుపోవచ్చు. దీంతో అక్కడ ఉబ్బుగా, గుల్ల మాదిరిగా ఏర్పడి.. మొటిమ తలెత్తుతుంది. ఇది క్రమంగా పెద్దగా అవుతూ రావొచ్చు. కొన్నిసార్లు చర్మ రంధ్ర మార్గం పగిలి, వాపు మొదలవ్వచ్చు. ఫలితంగా అక్కడ ఎర్రబడి, మొటిమ పొక్కులా పొడుచుకొస్తుంది. లోపల చీము చేరటం, చితకటం, గుంతలు పడటం.. అన్నీ దీని పర్యవసానాలే.

**నాలుగు రకాలు**

సాధారణంగా మనం మొటిమలన్నింటినీ ఒకే గాటన కట్టేస్తుంటాం. కానీ తెలుపు లేదా నలుపు గుల్లలు (బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్), చీము గుల్లలు (పశ్చులే), తిత్తులు (సిస్ట్స్).. ఇలా మొటిమలు రకరకాలుగా ఉంటాయి. తీవ్రతను బట్టి వీటిని నాలుగు రకాలుగా చెప్పుకోవచ్చు.

**గ్రేడ్ 1:** చాలా సన్నగా, చిన్నగా ఉండేవి (కొమెడోన్స్). వైట్‌హెడ్స్, బ్లాక్‌హెడ్స్ ఇలాంటివే.

**గ్రేడ్ 2:** బ్లాక్‌హెడ్స్ ఇన్‌ఫెక్షన్‌కు గురై, చీము పట్టడం (పశ్చు లర్).

**గ్రేడ్ 3:** గుల్లలు ఇన్‌ఫెక్షన్‌తో వాచి, గడ్డ మాదిరిగా అవటం (నాడ్యులర్).

**గ్రేడ్ 4:** గడ్డ మరీ పెద్దగా, లావుగా ఉబ్బటం (నాడ్యులోసిస్టిక్).

ఆడవారిలో ఎక్కువ

మగవారిలో కన్నా ఆడవారికి మొటిమలు ఎక్కువగా వచ్చే అవకాశముంది. ఎందుకంటే వీరిలో హార్మోన్ల వ్యత్యాసాలు ఎక్కువ. ఆడవారిలో అండాశయాల్లో నీటి తిత్తులు (పీసీఓఎడీ), నెలసరి సరిగా రాకపోవటం, థైరాయిడ్ పనితీరు దెబ్బతినటం, టెస్టోస్టిరాన్ హార్మోన్ మోతాదులు అస్తవ్యస్తం కావటం వంటివీ మొటిమలు ఎక్కువగా వచ్చేలా చేయొచ్చు.

ఏ వయసులోనైనా..

మొటిమలు యుక్తవయసులోనే వస్తుంటాయని, ఆ తర్వాత వాటంతటవే పోతాయని చాలామంది భావిస్తుంటారు. నిజానికి వీటికి ఒక వయసంటూ లేదు. శిశువుల దగ్గరి నుంచి వృద్ధుల వరకూ ఎవరికైనా రావొచ్చు. కానీ సగటున 10–25 ఏళ్ల వయసులో ఎక్కువగా చూస్తుంటాం. అలాగని అక్కడితోనే ఆగిపోతాయని కచ్చితంగా చెప్పలేం. కొందరికి 20ల్లో, 30ల్లో, 40ల్లోనూ రావొచ్చు. కొందరు మహిళలకు యుక్తవయసులో కొద్దిగానే మొటిమలు వచ్చినా పెద్దయ్యాక తీవ్రంగానూ వేధించొచ్చు.

**ముఖం మీదే కాదు..**

మొటిమలు చాలావరకూ.. 99% ముఖం మీదే వస్తుంటాయి. నుదురు, బుగ్గలు, ముక్కు మీద ఇవి కనిపిస్తుంటాయి. చమురు గ్రంథులు లేకపోవటం వల్ల పెదవులు, పెదవుల పైభాగంలో మాత్రం రావు. కొందరికి ముఖం మీదే కాదు.. ఛాతీ, వీపు, చేతుల మీద కూడా రావొచ్చు.

**గిల్లితే తగ్గవు**

మొటిమలను గిల్లి, నొక్కి పిండితే త్వరగా తగ్గుతాయని కొందరు అనుకుంటుంటారు. ఇది నిజం కాదు. గిల్లితే మొటిమలు మరింత స్పష్టంగా కనిపిస్తాయి. శాశ్వతంగా మచ్చలు పడొచ్చు. ఇన్‌ఫెక్షన్ మరింత లోతుకు చొచ్చుకెళ్లి ముఖం మీద గుంతలు పడే ప్రమాదముంది. ఒకసారి గుంత పడితే పూర్తిగా మామూలు స్థాయికి తీసుకొచ్చే చికిత్సలేవీ లేవు. కాకపోతే గుంతల లోతును తగ్గించి, అంతగా కనిపించకుండా చేయొచ్చు.

**గట్టిగా రుద్ది కడిగితే పోవు**

ముఖాన్ని గట్టిగా, రుద్ది కడిగితే మొటిమలు పోతాయనుకోవటం అపోహ. దీంతో మొటిమలు తగ్గటం అటుంచి, మరింత ఎక్కువవుతాయి. ఇన్‌ఫెక్షన్ లోపలికి వెళ్లిపోయి, గుంతలు పడే అవకాశముంది. గట్టిగా రుద్దటం కన్నా రోజుకు రెండు సార్లు మృదువగా తేలికైన, పరిమళం లేని క్లీన్సర్‌తో ముఖాన్ని కడుక్కోవటం మంచిది. వేలి చివర్లతో క్లీన్సర్‌ను ముఖానికి రాసుకోవాలి. అనంతరం గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి.

కొందరు చర్మం రంధ్రాలు విప్పారతాయనే భావనతో ఆవిరి స్నానాలు చేస్తుంటారు. కానీ వీటితో మొటిమలు మరింత ఎక్కువవుతాయి.

**ఆహారంతో పరోక్ష సంబంధం**

రాత్రిపూట జంక్‌ఫుడ్ తిన్నా.. ఎక్కువ కేలరీల ఆహారం తిన్నా మొటిమలు ఎక్కువగా పుట్టుకురావొచ్చు. ఎందుకంటే శరీరం వాడుకోకుండా మిగిలిన కేలరీలు ఒంట్లో కొవ్వుగా మారతాయి. వీటి నుంచి టెస్టోస్టిరాన్ వంటి లైంగిక హార్మోన్లు పుట్టుకొచ్చి మొటిమలను ప్రేరేపిస్తాయి. అందువల్ల సాయంత్రం ఆరు గంటల తర్వాత జంక్‌ఫుడ్, పెద్దమొత్తంలో పిండి పదార్థాలు.. పాల పదార్థాలు (పెరుగు మినహాయించి) తీసుకోవటం మానెయ్యాలి. స్వీట్లు, చాక్లెట్లు, కొవ్వు పదార్థాల వంటివి తగ్గించుకోవాలి.

ఆరోగ్యకరమైన ఆహారంతో మొటిమల తీవ్రతను తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా విటమిన్ ఏతో కూడిన పాలు (పగటిపూట), క్యారెట్, క్యాబేజీ, చిలగడ దుంపలు.. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు గల చేపలు, అక్రోట్లు.. జింక్‌తో కూడిన పదార్థాలు మొటిమలు ఉద్ధృతం కాకుండా కాపాడతాయి.

**పౌడర్ కారణం కాదు**

కొందరు ముఖానికి పౌడర్ రాసుకుంటే చర్మ రంధ్రాలు మూసుకుపోయి మొటిమలు వస్తాయని భావిస్తుంటారు. ఇది అపోహే. కాకపోతే గాఢమైన కెమికల్ పీల్స్‌తో చమురు గ్రంథులు ఇంకాస్త పెద్దగా అవ్వచ్చు. ఫలితంగా మొటిమలు ఉద్ధృతమవుతాయి. కొన్ని స్టెరాయిడ్ క్రీములతోనూ ఇవి ఎక్కువ కావొచ్చు. కాబట్టి కెమికల్ పీల్స్ వాడకపోవటం మంచిది. సన్‌స్క్రీన్, మాయిశ్చరైజర్లయినా సరే.. నాన్ కొమెడోజెనిక్ రకానికి చెందినవే ఉపయోగించాలి.

**ఒత్తిడికి దూరంగా**

మానసిక ఒత్తిడి, ఆందోళనలు మొటిమలకు కారణం కాకపోయినా అప్పటికే ఉన్నవి ఉద్ధృతమయ్యే అవకాశముంది. కాబట్టి మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలి. ధ్యానం, ప్రాణాయామం చేయాలి.

**చికిత్స అవసరమా?**

మొటిమలు ఆరోగ్యానికేమీ హాని కలిగించవు. కానీ వీటితో గుంతలు పడితే జీవితాంతం అలాగే ఉంటాయి. కాబట్టి చికిత్స తీసుకోవటం మంచిది. కొత్తగా మొటిమలు వస్తున్నా పెద్దగా ఆందోళన అవసరం లేదు. కానీ ఉన్నవి తగ్గకపోతుంటే మాత్రం చికిత్స అవసరం. అలాగే చీము పట్టటం, గడ్డలు ఏర్పడటం, ముఖమంతా నల్లటి మచ్చల్లా మారుతున్నా తాత్సారం చేయరాదు. చికిత్స ఉద్దేశం– మొటిమలు ఉద్ధృతం కాకుండా చూడటం.. తీవ్ర స్థాయి నుంచి స్వల్ప స్థాయికి తీసుకురావటం. సాధారణంగా ఒక వయసు వచ్చేసరికి మొటిమలు నియంత్రణలోకి వస్తాయి. అప్పటివరకూ డాక్టర్ పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటే గుంతలు, మచ్చలు పడకుండా చూసుకోవచ్చు.

**ఏంటీ చికిత్స**

మామూలు వైట్, బ్లాక్‌హెడ్స్‌కు రెటినాల్ క్రీములు మేలు. ఇవి గడ్డకట్టిన కెరటిన్ విడిపోయేలా, చర్మ రంధ్రాలు తెరచుకునేలా చేస్తాయి.

చీము పడితే డాక్సీసైక్లిన్, అజిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి ఉంటుంది.

మరీ తీవ్ర మొటిమలకు రెటినాయిడ్, విటమిన్ ఏ మాత్రలు ఉపయోగపడతాయి. ఇవి చమురు ఉత్పత్తిని తగ్గించి, రంధ్రాలు తిరిగి తెరచుకునేలా చేస్తాయి. అయితే వీటిని 21 నుంచి 25 ఏళ్ల మధ్య వయసువారికే ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు డాక్టర్ సలహా తీసుకోకుండా తమకు తామే విటమిన్ ఏ మాత్రలను వేసుకోవటం ఎక్కువైంది. ఇది ప్రమాదకరం. యుక్తవయసులో ఇవి ఎదుగుదలను, చూపును దెబ్బతీయొచ్చు. సంతానం కోసం ప్రయత్నిస్తున్నవారు, గర్భిణులు, బాలింతలు వీటిని వాడటం మంచిది కాదు. కాబట్టి రక్త పరీక్ష చేయించుకొని, డాక్టర్ పర్యవేక్షణలోనే ఒక వయసు వచ్చేవరకూ వాడి, మానెయ్యాలి.

రెటినాల్ క్రీములు పడనివారికి శాల్సిలిక్ యాసిడ్ పీల్స్ మేలు చేస్తాయి.

మందులతో ఫలితం కనిపించవారికి, మందులు వాడటం కుదరనివారికి లేజర్ చికిత్సతో ఫలితం కనిపిస్తుంది. చికిత్సలతో రాత్రికి రాత్రే మొటిమలు తగ్గుతాయని అనుకోవద్దు. ఇవి పని చేయటానికి 4–8 వారాలు పడుతుంది.

**మచ్చలు, గుంతలు పడితే?**

మొటిమలతో మచ్చలు, గుంతలు పడితే చర్మం రకం, వయసు, జీవనశైలి, మచ్చల రకాన్ని బట్టి డెర్మారోలర్, కెమికల్ పీల్, మైక్రోనీడ్లింగ్ రేడియో ఫ్రీక్వెన్సీ, ఫ్రాక్షనల్ సీవో2 లేజర్, ఎర్బియం యాగ్ లేజర్.. వీటిల్లో ఏదో ఒకదాంతో చికిత్స చేయొచ్చు. లేజర్లు చర్మం కిందుండే కొలాజెన్‌ను దెబ్బతీస్తాయి. తర్వాత అక్కడ కొత్త కొలాజెన్ ఏర్పడుతుంది. ఈ క్రమంలో మచ్చలు, గుంతలు తగ్గుతాయి. అయితే గుంతలు పూర్తిగా పోవని గుర్తించాలి. 60–70% మాత్రమే పూడతాయి. గుంతలు ముఖానికి ఇబ్బంది కలిగించటం లేదని అనుకునేంతవరకూ చికిత్స తీసుకోవచ్చు.

# తొలిప్రేమ మ్యాజిక్ మళ్లీ రిపీట్



సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్నాడు మెగా హీరో వరుణ్ తేజ్. అలాగే ప్రయోగాలు చేయడంలో కూడా ముందుంటాడు అని ఇదివరకు క్లారిటీ ఇచ్చాడు. ఇక ఈ మెగా హీరో తన కెరీర్‌ను మళ్లీ ట్రాక్‌పైకి తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాడు. విభిన్న కథాంశాలపై దృష్టి పెట్టిన వరుణ్, ఇప్పుడు ఓ ఆసక్తికరమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న %ఊ%15 అనే ఈ సినిమా, ఇండియన్-కొరియన్ బ్యాక్ డ్రాప్ హారర్ కామెడీగా తెరకెక్కుతోంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇండియన్ సినిమాలో ఎప్పుడూ చూడని విభిన్న కోణంలో కథను చూపించబోతున్నారనే ఆసక్తి సినిమాపై ఏర్పడింది. ఇదే విషయాన్ని టెక్నికల్ టీమ్ బలంగా నమ్ముతోంది. తాజాగా ఈ సినిమా మ్యూజిక్ పనులు వేగంగా సాగుతున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ థమన్, హీరో వరుణ్ తేజ్, డైరెక్టర్ గాంధీ కలిసి మ్యూజిక్ సెషన్స్ లో పాల్గొంటున్నారు. ఇది వరుణ్ తేజ్ థమన్ కాంబినేషన్‌కు రెండో సినిమా. ఇంతకుముందు వీరి కలయికలో వచ్చిన 'తొలిప్రేమ' మ్యూజికల్ హిట్ గా నిలిచింది. ఇప్పుడు %ఊ%15కు కూడా థమన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే రెండు పాటలు షూట్ చేయగా, ఆ పాటలు సినిమాకు ప్రధాన హైలైట్ గా నిలవబోతున్నాయని చిత్ర బృందం తెలిపింది. మ్యూజిక్ తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. పాటల విజువల్స్ కొత్తగా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఇక నేపథ్య సంగీతం విషయంలో కూడా థమన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టుతున్నారట.

వరుణ్ తేజ్ పాత్ర ఈ చిత్రంలో చాలా స్పెషల్‌గా ఉండబోతోందని సమాచారం.

భిన్నమైన గెటప్, కొత్తగా డిజైన్ చేసిన క్యారెక్టర్‌తో ప్రేక్షకులను మెప్పించనున్నాడట. ఎమోషన్, కామెడీ, హారర్.. అన్ని అంశాలను బ్యాలెన్స్ చేస్తూ రూపొందిస్తున్న ఈ సినిమా ఒక పూర్తి స్థాయి ఎంటర్టైనర్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలో ఫస్ట్ లుక్, టైటిల్‌ను రిలీజ్ చేయబోతున్నారు.



**ఆరెంజ్ చీరలో అదితి గౌతమ్ సొగసైన లుక్: 'ఇక్ ములాఖత్ మే' మూమెంట్**



**కృతి సనన్ నెయిల్స్ చిక్ రెడ్ పవర్ లుక్**

# కలర్ఫుల్ గౌనులో నభా మ్యాజికల్ లుక్!



టాలీవుడ్ బ్యూటీ నభా నటేశ్ ఫ్యాషన్ గేమ్ రోజురోజుకీ మరింత ఎలివేట్ అవుతోంది. తాజాగా ఆమె బ్లూ గౌన్‌లో ఓ డ్రీమీలుక్‌కి ప్రాణం పోస్తూ చేసిన ఫొటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. తేలికపాటి మెరుపులు, మెల్లని కాటన్ మేఘాలా లాంటి గౌన్‌లో ఆమె వేసిన ఆ స్టెప్పులు అన్నీ ఓ కవితలా కనిపిస్తున్నాయి. ఒక డాన్స్ మూవ్‌లో ఆమె గౌన్ అలజడితో, చుట్టూ రొమాన్స్ మాయను అల్లేస్తోంది. ఈ ఫొటోషూట్‌కు నేపథ్యంగా ఎలాంటి హెవీ బ్యాక్‌డ్రాప్ లేకుండానే, కేవలం నభా తన గ్లామర్ తో హైలెట్ చేసింది. ఆమె వేషధారణలో సింప్లిసిటీ కనిపించినా, హావభావాల్లో క్లాస్ ఓవర్‌ఫ్లో అయ్యింది. బ్లూ కలర్ ఆమెకు ఎంతో బాగా మ్యాచ్ అయి నేచురల్‌గా వెలిగిపోనిచ్చింది. అందులోనూ లైట్ మేకప్, కర్లీ హెయిర్, మెల్లగా చిరునవ్వుతో ఆమె దర్శనం చూసి ఫ్యాన్స్ "ఏంజెల్" అనే ట్యాగ్‌లు పెడుతున్నారు.

కెరీర్ పరంగా చూసుకుంటే, నభా నటేశ్ 'నన్ను దోచుకుందువటే' సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి, 'ఇస్మార్ట్ శంకర్'తో ఓవర్నైట్ స్టార్ అయింది. ఆ తరవాత ఆమె చేసిన కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టకపోయినా, ఆమెపై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్ మాత్రం తగ్గలేదు. మళ్లీ 'స్వయంభు' అనే పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌లో నిఖిల్ సరసన నటిస్తూ కెరీర్‌ను తిరిగి పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతోంది.

ఇదిలా ఉంటే నభా నటేశ్ ఇప్పుడు ఫ్యాషన్ లెవెల్‌ను మరో మెట్టుకు తీసుకెళ్తోంది. ప్రతి ఫొటోషూట్ ద్వారా కొత్త ఎటిట్యూడ్‌ను, కొత్త మూడ్‌ను చూపించే ప్రయత్నం చేస్తోంది. ఈ గౌన్ ఫొటోలు చూసిన వారంతా "ఇది సినిమాటిక్ లెవెల్" అని కామెంట్లు చేస్తున్నారు. ఆమె స్టైల్, గౌన్ మూమెంట్స్, ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ కలిసొచ్చి ఒక కళాత్మక ప్రదర్శనలా నిలిచాయి. మొత్తానికి నభా ఈ కొత్త లుక్‌తో మరోసారి తన అందం, స్టైల్, ల్ ఎలా ఉంటాయో చూపించింది.